అభయహస్తం పేర కాంగ్రెస్ 'భస్మాసుర హస్తం'

బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి

కాంగ్రెస్‌పై ఛార్జిషీట్‌ను విడుదల చేస్తున్న బీజేపీ నేత దశమంత్‌రెడ్డి, నాయకులు

జనగామ, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ) : 'అభయహస్తం పేరిట కాంగ్రెస్ తెలంగాణ ప్రజలపై భస్మాసుర హస్తం మోపింది.. ఆరు గ్యారెంటీలతో గారడి చేసింది.. 66 మోసపూరిత వాగ్దానాలు.. హామీలు.. డిక్లరేషన్లతో అన్నివర్గాలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది..' అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలో వైఫల్యాలపై బీజేపీ సోమవారం ఛార్జిషీట్ విడుదల చేసింది. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు కొంతం శ్రీనివాస్, చౌడ రమేశ్, ఉడ్గుల రమేశ్, శివరాజ్‌యాదవ్, అనిల్ పాల్గొన్నారు. దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ఎండగట్టారు. లగచర్లలో భూసేకరణ పేరిట రైతులపై అక్రమ కేసులు పెట్టి పోలీసులతో దాడులు చేయించడం కాంగ్రెస్ మార్క్ ప్రజాస్వామ్య పాలనా? అని ఆయన ప్రశ్నించారు. మహిళలకు ప్రతినెలా రూ.2,500 సాయం, 18ఏండ్లు నిండి చదువుకునే ప్రతి అమ్మాయికి స్కూటీ, ఆడబిడ్డ పెళ్లికి రూ.లక్షతోపాటు తులం బంగారం హామీలకు దిక్కులేకుండా పోయిందన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో సాగునీటి కాల్వల నిర్మాణం పూర్తి చేయాలని, కొత్తగా ఏర్పడిన కొమురవెల్లి, దూళ్కిట్ట మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని దశమంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. వేచరేణి-చేర్యాల బ్రిడ్జి నిర్మించి, కొమురవెల్లి ఆలయ భూములు పరిరక్షించాలని, లద్నూరు రిజర్వాయర్‌ను పూర్తిచేయాలని, తరిగొప్పులలో జూనియర్ కాలేజీతోపాటు జనగామ మున్సిపల్ పరిధిలోని గ్రామాలను కలుపుకొని గ్రేటర్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు.

నేడు బచ్చన్నపేటలో 'రైతునేస్తం'

బచ్చన్నపేట, డిసెంబర్ 2 : మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఈవో రాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పంటల సాగులో చేపట్టాల్సిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. దీనికి రైతులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటం : సీపీఎం

ఇంటింటి ప్రచారంలో సీపీఎం నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 2 : ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఈనెల 27, 28 తేదీల్లో సీపీఎం జిల్లా మహాసభలు స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరుగనున్న నేపథ్యంలో సోమవారం ఇప్పగూడెంలో ఇంటింటి ప్రచారం చేశారు. కనకారెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలపై సీపీఎం నిర్వహిస్తున్న పోరాటాలను వివరించారు. జిల్లా మహాసభల్లో ప్రజల సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, మండల కార్యదర్శి మునిగెల రమేశ్, గ్రామ కార్యదర్శి కోడెపాక యాకయ్య, నాయకులు కుర్ర ఉప్పలయ్య, కత్తుల రాజు, తోడంగల ఐలయ్య, మంద మహేందర్, వంగపండ్ల సోమయ్య , పోలాసు కిష్టయ్య, చట్ల రాజు, దైద కుమార్, రాంరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జఫర్‌గఢ్ , డిసెంబర్ 2 : మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో జీవ శాస్త్రవ, ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లను బోధించుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్పెషలాఫీసర్ స్వప్న సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులకు గౌరవ వేతనంగా జీవశాస్త్రంలో రూ.18 వేలు, ఇంగ్లిష్‌కు రూ.23 వేలు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. వివరాలకు 7995750420 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేస్తున్న రూపాదేవి

జనగామ రూరల్, డిసెంబర్ 2 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏటీడీవో రూపాదేవి తెలిపారు. సోమవారం పసరమడ్ల శివారు చంపక్ హిల్స్‌లోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులు సరిపోను లేకపోవడం, డ్యూయల్ డెస్క్ లేకపోవడంతో కింద కూర్చోలేక ఇబ్బంది పలువురు విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో ఓహెచ్‌ఆర్ ఏర్పాటు చేయాలని, చలి కాలం స్వెట్టర్లు, బ్లాంకెట్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా రూపాదేవి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లచ్చిరాంనాయక్, కార్యదర్శి వాసు, ఉపాధ్యాయులు రతన్‌సింగ్, జయరాం, రాములు, రాజయ్య, ఉపేందర్, వీరన్న, సారయ్య, స్వరూపా, స్వాతి, పరమేశ్వర్, శత్రు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ ఇచ్చిన సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 2 : సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎంఈవో కొమురయ్యకు సమ్మె నోటీసు అందజేశారు. సంఘ బాధ్యులు గోరంట్ల యాదగిరి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లవన్, రమేశ్, శ్రీలత, రామ తులసి, సునీత, సంధ్య, జ్యోతి, వెంకటస్వామి, రమ, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీ దహనంలో ఒకరిపై కేసు నమోదు

రఘునాథపల్లి, డిసెంబర్ 2 : ఫ్లెక్సీని చింపడంతో పాటు దహనం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోమల్లకు గత నెల 26న ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శ్రీహరికి స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈక్రమంలో ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బొల్లపల్లి రాజు అలియాస్ (కోడూరు రాజు) సోమవారం ఫ్లెక్సీలను చింపడంతో పాటు దహనం చేశాడని తాటికొండ వెంకటేష్‌యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సర్కారు హాస్టళ్లల్లో వసతులపై బీఆర్ఎస్ పరిశీలన

- నర్మెటలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నేతల సందర్శన
- దేవరుప్పుల కేజీబీవీలో వసతులపై ఆరా

నర్మెటలోని గిరిజన ఆశ్రమ పాఠశాల, దేవరుప్పులలోని కేజీబీవీలో భోజనాలను పరిశీలిస్తున్న నాయకులు

నర్మెట, డిసెంబర్ 2: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ సందర్శించారు. భోజనం, వసతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సురేశ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేద పిల్లలు చదువుకునే హాస్టళ్లను గాలికి వదిలేసిందన్నారు. మౌలిక వసతులు కల్పించడం లేదని, కల్తీ ఆహారాలతో విద్యార్థులు నానా ఇబ్బందులకు గురిచేస్తున్నదని విమర్శించారు. గురుకుల బాట కార్యక్రమంలో బాగంగా అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల హాస్టళ్లను పరిశీలించి సమస్యలు తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ సర్పంచ్‌లు ఆమెడపు కమలాకర్ రెడ్డి, జయరాంనాయక్, జిల్లా ఇన్‌చార్జిలు కోతి విజయరావు, గదరాజు చందు, బీఆర్ఎస్వీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి ప్రభాకర్, బీఆర్ఎస్వీ నాయకులు కొమ్ము రాజు, బెడుదం సుధాకర్, నియోజకవర్గ ఇన్‌చార్జి గడపురం శశిరత్, మండల అధ్యక్షుడు ఎలబోయిన నరేశ్, గుడికందుల హరికృష్ణ, నరేశ్, కుంటి కమలాకర్, కొర్ర రాజుకుమార్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం బీఆర్ఎస్ యువజన నాయకులు గురుకుల బాట చేపట్టారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని, వసతులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, నాణ్యమైన ఆహారం ఇస్తున్నారా.. అని ఆరా తీశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పందెనబోయిన మధు, బీఆర్ఎస్ యువజన నాయకులు బానోత్ నవీన్, గుండె రమేశ్, దాసగాని భరత్, మేడ రాందయాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదన్నారు. విద్యార్థులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నందున పరిష్కరించాలని ఉద్యమిస్తామన్నారు. ఆనంతరం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు జగన్, ఉప్పల సామ్రాట్, భాషిపాక విజయ్, జోగు కిరణ్ పాల్గొన్నారు.

గొర్రెలపెంపకందారుల సమస్యలపై ఆందోళన

తహసీల్దార్ ఆఫీసుల ఎదుట ధర్నా


చిల్పూరులో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్/నర్మెట/చిల్పూరు, డిసెంబర్ 2: గొర్రెలపెంపకందారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం నాయకులు తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నర్మెట, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరులోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట వేర్వేరుగా ధర్నా నిర్వహించారు. నర్మెట మండల కార్యదర్శి పులిగిల్ల రాజు, స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మేకల మల్లేశం మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. రెండోవిడుత గొర్రెల పంపిణీ కోసం గతంలో డీడీలు తీసిన వారికి జీవాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గొల్లకురుమలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. గొర్రెలు చనిపోతే రూ.10 వేల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కెర మహేందర్, కన్నెబోయిన గట్టయ్య, మారబోయిన ఎల్లయ్య, కాసాని ఎల్లయ్య, పెద్ది వెంకటయ్య, బండారి ఐలయ్య, వెంకటయ్య, దసయ్య పాల్గొన్నారు. చిల్పూరులో నిర్వహించిన ధర్నాలో గొర్రెలపెంపకందారుల సంఘం నాయకులు బోళ్లరాజ్‌కుమార్, జే కట్టయ్య, బుర్ర ఐలయ్య, సూర్న అశోక్, ఆవుల ప్రభాకర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

నందినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వరలక్ష్మి

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక

జఫర్‌గఢ్, డిసెంబర్ 2 : మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఎం నందిని రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వరలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులకు వివరాలు తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఈ నెల 1న నిడిగొండలో నిర్వహించగా నందిని ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. నందినిని ప్రిన్సిపాల్ వరలక్ష్మి, పీఈటీ అనిత, ఉపాధ్యాయులు అభినందించారు.

రామన్ననాయక్‌కు డాక్టరేట్

దేవరుప్పుల, డిసెంబర్ 2: మండలంలోని పడమటి తండాకు చెందిన జాటోత్ బిచ్యా-హస్లీ దంపతుల కుమారుడు రామన్ననాయక్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసిన ఇతడికి రసాయన శాస్త్రంలో పరిశోధనకు డాక్టరేట్ లభించింది. పేదరికంలోనూ ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసి డాక్టరేట్ పొందిన రామన్ననాయక్‌ను పలువురు అభినందించారు.

నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 2 : జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డుమార్గంలో ఉన్న ఓం సాయి గార్డెన్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు 'అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం' వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి దోర్నాల ఫ్లోరెన్స్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ఎమ్మెల్యేలతో పాటు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరవుతారని పేర్కొన్నారు

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలి

అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 2 : ఎయిడ్స్ నియంత్రణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్కు నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఏఆర్‌టీ కేంద్రాల్లో 3,150 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో 1,119 మందికి ప్రతినెలా ఉచితంగా ఎయిడ్స్ చికిత్సకు సంబంధించిన మందులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 635 మందికి ప్రతినెల రూ.2016 ఏఆర్‌టీ పెన్షన్‌ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని రెండు ఐసీటీసీ కేంద్రాలు తల్లి నుంచి బిడ్డలకు హెచ్ఐవీ రాకుండా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఎయిడ్స్‌పట్ల అవగాహన కల్పించడానికి జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో హెచ్ఐవీ పేషెంట్లకు ఉత్తమ సేవలందిస్తున్న ఏఆర్‌టీ కేంద్రం నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సెలీనా, డాక్టర్ సంతోశ్, ల్యాబ్ టెక్నీషియన్ ఏ రంజిత్ కుమార్, కౌన్సిలర్ నరేందర్, డీఎస్ఆర్‌సీ కౌన్సిలర్ ఉమాదేవి, ఐసీటీసీ కౌన్సిలర్ సతీశ్, పీపీటీసీ కౌన్సిలర్ పద్మకు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రవీందర్‌గౌడ్ ప్రశంసా పత్రాలను అందజేశారు.

పశువులకు కృత్రిమ గర్భధారణతో రైతులకు మేలు

పాడిరైతులకు మందులను అందజేస్తున్న అధికారులు

జనగామ రూరల్, డిసెంబర్ 2 : పశువులకు కృత్రిమ గర్భధారతో మేలుజాతి దూడలు జన్మిస్తాయని, దీంతో రైతులకు మేలు జరుతుందని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నర్సయ్య, పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ రఘుబాబు తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దపహాడ్‌లో పాడి పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించి రైతులకు మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మేలుజాతి పశుసంపదను పెంపొందించుకోవాలని కోరారు. దూడలకు విధిగా నట్టల నివారణ మందులు వేయాలన్నారు. దూడలు మాత్రమే పుట్టే మందు గోపాలమిత్రల వద్ద అన్ని పశువైద్యశాలల్లో అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాక్స్ సొసైటీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, విజయ డైరీ అధ్యక్షుడు గొర్ల రాజు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ జయపాల్‌రెడ్డి, సిబ్బంది హఫీజ్, పరశురాములు, హరి, రాజు, నాగరాజు, నరసింహులు, రైతులు ఉపేందర్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముత్యం చెరువును కబ్జా నుంచి పరిరక్షించాలి

దేవరుప్పుల, డిసెంబర్ 2: మండలంలోని చిన్నమడూరు శివారు అప్పిరెడ్డిపల్లిలోని ముత్యం చెరువును కబ్జాదారుల నుంచి పరిరక్షించాలని గ్రామానికి చెందిన రైతులు, మత్స్యకారులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం 'ప్రజావాణి'లో అధికారులకు ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 119లో ముత్యం చెరువు విస్తీర్ణం 143 ఎకరాల 37 గుంటలుందన్నారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువులోని సుమారు 10 ఎకరాల భూమిని కబ్జా చేస్తున్నట్లు వారు ఆరోపించారు. లింగాలఘనపురం మండలం వడిచర్లకు చెందిన గండి యాదగిరి కబ్జాకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేశారు. సర్వే చేసి కబ్జా నుంచి కాపాడాలని వారు కోరారు.

ఆశ వర్కర్లకు రూ.18 వేలు వేతనం చెల్లించాలి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 2 : ఆశ వర్కర్లకు రూ.18 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీఆర్‌టీయూ అనుబంధ ఆశ వర్కర్లు జిల్లా కలెక్టరేట్ ఎదుట తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారికి అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వంగ నిర్మల మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆశవర్కర్లకు వేతనాలు పెంచి దేశంలో తమకు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేపడుతామని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలి

సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

పాలకుర్తి, నవంబర్ 2: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులంతా సత్తా చాటాలని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బనుక సిద్ధిరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో యాదవులకు 50 వేల ఓట్లు ఉన్నాయన్నారు. రాజకీయ పార్టీల్లో ఉన్న యాదవులంతా ఒక్క తాటిపైకి వచ్చి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, సలేంద్ర వెంకటయ్య, తోటకూరి పాండు కృష్ణ, బెల్లి దేవేందర్, సలేంద్ర శ్రీనివాస్, బెల్లి యుగేందర్, సలేంద్ర సోమన్న, బైకాని ఐలేశ్, కత్తుల యాకయ్య, రాంచందర్, జక్కుల రాజు, తొడుసు మల్లేశ్, చిన్నాల సందీప్, నాలి శ్రీనివాస్, చిలువేరు వీరయ్య, శీల లింగయ్య పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలని కలెక్టరేట్ ఎదుట ఆందోళన

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీఆర్ఏల జేఏసీ నాయకులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 2 : రాష్ట్రంలో 61 ఏళ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట వీఆర్ఏ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు పలు డిమండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసీ జిల్లా కన్వీనర్ చింత శివ మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్‌తో పాటు వయసు పైబడిన వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 సెప్టెంబర్ 9న అసెంబ్లీలో ప్రకటించిందని తెలిపారు. ఈ మేరకు జీవో నంబర్ 81, 85ను విడుదల చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్ఏల్లో డిగ్రీ అర్హత కలిగిన వారిని జూనియర్ అసిస్టెంట్లుగా, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్లుగా, పదో తరగతిలోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్లుగా మొత్తం 16,755 మందిని రెవెన్యూ శాఖతో పాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల్లో గత ప్రభుత్వం సర్దుబాటు చేసిందని సూచించారు. మిగతా 3797 మంది వీఆర్ఏలు 61 ఏళ్ల వయసు పైబడడంతో వారి వారసులకు ఉద్యోగాలు ప్రభుత్వం కల్పించాలని కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేశ్, రాజు, బాలరాజు, అబ్బసాయిలు, భాస్కర్, కనకలక్ష్మి, వెంకన్న, నగేశ్ కుమార్, రమేశ్, మధు, సాగర్, రమేశ్ పటేల్, ఆంజనేయులు, శివ, భరత్, శ్రీశైలం, నాగేశ్వరరావు, వెంకటేశ్, గంగమల్లు, రామ్ సాగర్, శ్రీకాంత్, హరీశ్, రాజలింగం, రజనీకాంత్, శేఖర్, ఈశ్వర్‌రెడ్డి, రాజేశ్, యాదవ్, సతీశ్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

అర్జీలను స్వీకరిస్తున్న షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, డిసెంబర్ 2 : ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి 24 మంది నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. లింగాలఘనపురం మండలం కొత్తపల్లికి చెందిన పెంట ఆంజనేయులుకు సంబంధించిన 15 గుంటల వ్యవసాయ భూమి ధరణిలో తక్కువగా నమోదైందని, విచారణ జరిపించి న్యాయం చేయాలని కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. పాలకుర్తి మండలం విస్నూరుకు చెందిన ఒగ్గు సోమలింగంను ఇద్దరు బెదిరించి తన రెండెకరాల భూమిని పట్టా చేసుకున్నారని, దీనిని రద్దు చేయాలని అర్జీ సమర్పించారు. జఫర్‌గడ్ మండలం రేగడి తండాకు చెందిన రైతు భూక్యా హుస్సేన్‌నాయక్ తనకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. బచ్చన్నపేట మండలం కొడవటూరుకు చెందిన మేక గణేశ్ నుంచి భూమి కొనుగోలు చేసిన జనగామకు చెందిన రొండ్ల శ్రీనివాస్ ఈ భూమికి సంబంధించిన రూ.53.50 లక్షలు ఇవ్వకుండా మోసం చేసినదానిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. నర్మెట మండలం హన్మంతాపూర్ జడ